అసెంబ్లీ సమావేశాలు 20 రోజులు జరపాలి

- రెండు రోజుల్లో ప్రజా సమస్యలపై చర్చ ఎలా జరుగుతుంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్‌కి లోకజ్ఞానం లేదు
- సెప్టెంబర్ 17తో బీజేపీకి సంబంధమే లేదు
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధ్వజం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రజా సమస్యలన్ని చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు రెండు రోజులకే పరిమితం చేయకుండా 20 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం ఆయన సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలను 20 రోజుల పాటు నిర్వహించాలని కాంగ్రెస్ కోరితే 2 రోజులే నిర్వహిస్తామనడం, రోజులు పెంచకుండా పని గంటల సమయం పెంచుతామనడం సమంజం కాదన్నారు. సమావేశాల ప్రారంభ రోజు కేవలం 6 నిమిషాలే సభ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని, వర్షాకాల సమావేశాల్లో ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరగాలని సీఎల్పీగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. వరదలు, పంట నష్టం, రైతు కష్టాలు, నీటి మునిగిన ప్రాజెక్టులు, పోడు భూములు, నిరుద్యోగ సమస్య, గురుకుల పాఠశాలల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు, విద్యా సంవత్సరం ప్రారంభమై 3 నెలలు కావస్తున్నా ఇంకా పాఠ్య పుస్తకాలు అందకపోవడం, టీచర్ల కొరత, ఉపాధ్యాయుల సమస్యలు, పేదలకు ఇళ్ల సమస్యలు, విద్యా, వైద్యం, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పాటు వీఆర్ఏల సమస్యలపైన సభలో చర్చ జరగాల్సి ఉందన్నారు. విభజన చట్టంలోని హామీలపై టీఆర్ఎస్ పోరాటం చేయడం లేదని, బీజేపీ ఇవ్వడం లేదని భట్టి విమర్శించారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీగా విభజన చట్టంలో పొందుపర్చిన అంశాల న్నింటిని సాధించుకునేందుకు పోరాటం చేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనపై ప్రభుత్వం ఎందుకు ఆంక్షలు పెడుతోందని అసెంబ్లీలో నిలదీస్తామని భట్టి తెలిపారు.

ప్రభుత్వ కార్యక్రమాలకు విపక్షాలకు చెందిన ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తూనే.. మరో వైపు హాజరు కాకుండా పోలీసులతో ముందస్తుగానే ప్రభుత్వం అరెస్టులు చేయిస్తోందని భట్టి మండిపడ్డారు. ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించడం లేదని బీఏసీలో నిలదీసినట్లు ఆయన చెప్పారు. దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేతపత్రం విడుదల చేయాలని భట్టి డిమాండ్ చేశారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాటలు వింటుంటే ఆయనకు లోక జ్ఞానం లేనట్లుగా అర్థమవుతోందని భట్టి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సంజయ్ లేరని, తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో బీజేపీనే లేదని విషయం తెలుసుకోవాలని భట్టి హితవు పలికారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరటం, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బండి సంజయ్ చదవి తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్, కమ్యునిష్టులు, టీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనని బండి సంజయ్ అనాలోచితంగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణకు స్వాతంత్ర్యం తీసుకొచ్చిన చరిత్ర కాంగ్రెస్, కమ్యునిష్టు పార్టీలకే ఉందన్నారు.

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక సంపన్నులకు రుణాలను మాఫీ చేస్తోందని, ప్రజలకు మాత్రం ఉచితాలు ఇవ్వొద్దని చెప్పడం సిగ్గు చేటన్నారు. సంపన్నులకు రూ. 12 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేయడానికి చేతులు ఎలా వచ్చాయని..? భట్టి ప్రశ్నించారు. వ్యవసాయాన్ని కార్పోరేట్ చేతుల్లో పెట్టడానికి చేస్తున్న కుట్ర ప్రజల్లో చర్చ జరగాలన్నారు.

అక్టోబర్ 1న లండన్‌లో బతుకమ్మ ఉత్సవాలు

- పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత
- ఖైరతాబాద్ గణేషుడికి ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: లండన్‌లో నిర్వహించే చేనేత బతుకమ్మ, దసరా సంబరాల పోస్టర్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తన నివాసంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్డమ్ ప్రతినిధుల సమక్షంలో పోస్టర్‌ను విడుదల చేశారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్డమ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న ఘనంగా చేనేత బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు కవిత కు తెలిపారు. లండన్‌లో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలకు హాజరు కావాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ కవితను ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ చైర్మన్ అనిల్ కూర్మాచలం, టీఎస్ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత ఖైరతాబాద్ గణేషుడిని దర్శించుకున్నారు. ఆలయ మంటపానికి విచ్చేసిన కవితకు ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గణేషుడికి కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని గణేషుడిని వేడుకున్నట్లు కవిత తెలిపారు.

గల్ఫ్‌లో ఘనంగా గణపతి నవరాత్రులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఎక్కడో పరాయి దేశం లో జీవనోపాధి కోసం వెళ్లి నా అక్కడ కూడా తెలుగు వారు తమ సంప్రదా యా లు, పండు గలు మర్చిపోకుండా జరుపుకుంటున్నారు. తాజాగా గల్ఫ్ దేశమైన యూఏఈ లోని అజ్మాన్‌లో భక్తిశ్రద్ధలతో అయిదు రోజుల పాటు గణపతి ఉత్సవా లను నిర్వ హిం చారు. తెలుగు రాష్ట్రా లకు చెందని ప్రజలు ఘనంగా ఉత్సవాలను నిర్వహిం చా రు. ఆదివారం గణపతిని అంగ రంగ వైభవంగా నిమజ్జనం చేశారు.

PANYAM CEMENTS AND MINERAL INDUSTRIES LIMITED
CIN: L26940AP1955PLC000546
Regd.Office: 10/156, Betamcherla Road, Betamcherla, Cement Nagar, Kurnool-518 502,Andhra Pradesh
Phone: 08514-222274, email: panyam1956@gmail.com, Website: www.panyamcements.in

సభ్యులకు ప్రకటన
ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా డాక్యుమెంట్లు అందజేయుట

ఆందులో చేయబడిన నియమావళితో చదువుకొనే కంపెనీల చట్టం 2013 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క నిబంధనలను అనుసరించి కంపెనీలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా తన సభ్యులకు వివిధ నోటీసులు / డాక్యుమెంట్లు ఆందజేయుటకు అనుమతించబడినవి.
తదుపరి కోవిడ్-19 కారణంగా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఎ) తన సర్క్యులర్ నెం.లు 21/2021, తేది: 14, డిసెంబర్ 2021, 02/2022 తేది: 05, మే, 2022 ప్రకారం క్యాలెండర్ సంవత్సరం 2022 కాలంలో వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి) లేదా ఇతర ఆడియో విజువల్ పద్ధతులు (ఓఎవిఎం) ద్వారా వార్షిక సర్వసభ్య సమావేశాలు (ఎజిఎం) నిర్వర్తించుటకు కంపెనీలకు అనుమతించబడినది మరియు ఆర్థిక నివేదికలు (బోర్డు యొక్క నివేదిక, ఆడిటర్ల యొక్క నివేదిక లేదా దానితో జతపరచవలసి ఉన్న ఇతర డాక్యుమెంట్లుతో సహా) మరియు కంపెనీ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ / డిపాజిటరీలతో నమోదు కాబడిన ఇ-మెయిల్స్ ద్వారా మాత్రమే సభ్యులకు సాధారణ సమావేశాల యొక్క నోటీసులు పంపబడినవి. తదుపరి ఎస్ఇబిఐ సర్క్యులర్ నెం. ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి/1/ సిఐఆర్/పి/2020/79, తేది: 12 మే, 2020, ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11, తేది: 15 జనవరి, 2021 మరియు ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62, తేది: 13 మే, 2022 ప్రకారం సభ్యులకు వార్షిక నివేదికల యొక్క హార్డ్ కాపీలు ఇచ్చుట నుండి మినహాయింపు ఇవ్వబడినది.
తదనుగుణంగా కంపెనీల చట్టం 2013 క్రింద, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 మరియు దీనికి సంబంధించి సంబంధిత నియమావళి మరియు వర్తించే సర్క్యులర్లులో నిర్దేశించిన విధానంలో వారిచే తెలియపరచబడిన విధంగా హోదాగల ఇ-మెయిల్ చిరునామాల వద్ద ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా సభ్యులకు వర్తించే విధముగా సాధారణ సమావేశ నోటీసులు (ఎజిఎంతో సహా) ఆర్థిక నివేదికలు, డైరెక్టర్ల యొక్క నివేదిక, ఆడిటర్ల యొక్క నివేదిక, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు మరియు ఇతర సమాచారాల వంటి నోటీసులు మరియు డాక్యుమెంట్లు అన్ని పంపబడుచున్నవి.
కంపెనీ యొక్క 66వ వార్షిక సర్వసభ్య సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ('విసి')/ ఇతర ఆడియో విజువల్ పద్ధతులు ("ఓఎవిఎం") ద్వారా శుక్రవారం 30 సెప్టెంబర్, 2022న మ॥3.30గం॥లకు జరుగును. నోటీసు మరియు 2021-22 కొరకు వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.panyamcements.in లో అందుబాటులో కలదని సభ్యులు గమనించగలరు.
పై వాటి దృష్ట్యా సభ్యులు దిగువ తెలిపిన విధానంలో వారి ఇ-మెయిల్ చిరునామాలు, మొబైల్ నెం.లు లేదా వాటిలో ఏవేని మార్పులు ఉంటే మరియు పాన్ నమోదు చేసుకొనవలసినదిగా కోరడమైనది.
భౌతిక రూపంలో వాటాలు కలిగియున్న సభ్యులు: మీ ఫోలియో నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి / మొబైల్ నెం. / పాన్ (స్వయం ధృవీకృత ప్రతి) పేర్కొంటూ సంతకం చేసిన అభ్యర్థన లేఖ నమోదు కాబడవలసి ఉన్న (సంతకం చేసిన అభ్యర్థన లేఖ యొక్క స్కాన్ చేసిన ప్రతి) లను కంపెనీ యొక్క ఇ-మెయిల్ ఐడి panyam1956@gmail.com మరియు / లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్ఫర్ ఏజెంట్లు మెస్సర్స్ ఎక్స్‌ఎల్ సాఫ్ట్ టెక్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇ-మెయిల్ ఐడి: xlfield@rediffmail.com వారికి పంపగలరు.
డిమాట్ రూపంలో వాటాలు కలిగిన సభ్యులు: సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపిలు) ద్వారా పై వివరాలు నమోదు చేసుకొనుట / అప్‌డేట్ చేసుకొనుట (డిపిలచే ఏదేని అటువంటి అప్‌డేషన్ ప్రభావితమైన కంపెనీ తదుపరి రికార్డులలో ఆటోమేటిక్‌గా మారుతుంది).
For and on behalf of Panyam Cements And Mineral Industries Limited

Sd/-
Palani Thangavel
Director
DIN: 09448684

Place : Hyderabad
Date : 06-09-2022

మునుగోడుకు రాహుల్

- హైకమాండ్‌ను ఒప్పిద్దాం
- యువనేతను రప్పిద్దాం
- భట్టితో రేవంత్ భేటీ
- ఎమ్మెల్యే జగ్గారెడ్డి సభకు ఎందుకు రాలేదనే అంశంపై చర్చ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిలు మంగళవారం సీఎల్పీ కార్యాలయంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, రాహుల్‌గాంధీ చేపట్టే భారత్ జోడో పాదయాత్ర, సెప్టెంబర్ 17న కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంతో పాటు అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు తీసుకొచ్చే ప్రజా సమస్యలపైన చర్చించారు. ప్రధానంగా మునుగోడు ఉప ఎన్నికపై చర్చ జరిగింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టే పాదయాత్రను మునుగడుకు తీసుకొచ్చేలా పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తీసుకురావాలని ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. మునుగోడుకు రాహుల్‌గాంధీ పాదయాత్రను తీసుకొస్తే ప్రజల్లో మార్పు వస్తుందని, తద్వారా సిట్టింగ్‌ను కాపాడుకోవడానికి అవకాశం ఉంటుందనే ఆలోచనలో కాంగ్రెస్ నేతలున్నారు. సెప్టెంబర్ 17ను బీజేపీ వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని, దాన్ని తిప్పి కొట్టే విధంగా కార్యాచరణ రూపొందించాలని కూడా నిర్ణయించారు. బీజేపీ, టీఆర్ఎస్‌తో పాటు ఎంఐఎం పార్టీలు సెప్టెంబర్ 17ను రాజకీయంగా వాడుకునే ప్రయత్నంలో ఉన్నాయని, అప్పుడు ఆ పార్టీల మనుగడ ఎక్కుడున్నాయని, విలీనం, విమోచనం పేరుతో ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. సెప్టెంబర్ 17 అంటే తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిన రోజని, ఇదే వాదనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాలు రెండు రోజుల పాటే నిర్వహించి ప్రజా సమస్యలు చర్చకు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ప్లాన్ ఉండాలనే భావనకు వచ్చారు. వీఆర్ఏలు, టీచర్ల సమస్యలను చర్చకు తీసుకొచ్చి పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశానికి ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి హాజరుకాని అంశాన్ని భట్టి వద్ద రేవంత్‌రెడ్డి ప్రస్తావించినట్లుగా తెలిసింది. ముందస్తుగా పిక్స్ చేసుకున్న కార్యక్రమాలున్నందు వల్లే జగ్గారెడ్డి సభకు హాజరు కాలేదని భట్టి చెప్పినట్లుగా తెలిసింది.

ఎంసెట్ అడ్మిషన్లలో అన్యాయం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నష్టం
- ఉన్నత విద్యామండలికి ఓయూ జేఏసీ వినతి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పేరుతో ఎంసెట్ అడ్మిషన్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నష్టం చేసే నిర్ణయాన్ని రద్దు చేయాలని ఓయూ జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయం ముందు జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండలి ఛైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 శాతం రిజర్వేషన్లను గత రెండు సంవత్సరాలు ఏ విధంగా అమలు చేశారో అదే పద్ధతిలో ఈ విద్యా సంవత్సరం కూడా ఎంసెట్ అడ్మిషన్లలో అమలు చేయాలని కోరారు.

ఎంపీటీసీల సమస్యలు సీఎం దృష్టికి

- తెలంగాణలోనే స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన గుర్తింపు:మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఎంపీటీలకు సరైన గౌరవ మర్యాదలు దక్కేలా చూడటంతోపాటు వారి సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం ఆయా జిల్లాల ప్రతినిధులతో మంత్రుల నివాస ప్రాంగణంలోని తన క్వార్టర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు చెప్పిన సమస్యలను సావధానంగా విన్నారు. ఆయా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరింప చేస్తామని చెప్పారు. ఎంపీటీసీలకు సరైన గౌరవం దక్కేలా చేస్తామన్నారు. ఈ విషయాలను స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటికే తనదృష్టికి తెచ్చారని గుర్తు చేశారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఎక్కువ గౌరవం, మర్యాద దక్కుతున్నాయన్నారు. గౌరవ వేతనం, అభివృద్ధి పనులు, నిధులు, విధులు మన రాష్ట్రంలోనే బాగున్నాయని చెప్పారు. కాగా.. ఎంపీటీసీల సంఘం తరపున మంత్రికి 20 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధులు అందజేశారు.

కార్మికుల సమస్యలపై ప్రధాని మోడీ నిర్లక్ష్యం

- రైల్వేమెన్ జాతీయ మహాసభల్లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌పరం చేయడంలో ఉన్న శ్రద్ధ, చిత్తశుద్ధి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి లేదని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ 30వ జాతీయ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అతి పెద్ద రవాణా వ్యవస్థగా రైల్వే శాఖకు ఎంతో గుర్తింపు ఉందన్నారు.

ఎస్ఐ,కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో రిజర్వేషన్ల ఉల్లంఘన

- కటాఫ్ మార్కుల విధానంలో ఒకే విధానం సరికాదు
- ఎస్సీ, ఎస్టీ బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది
- సీఎం కేసీఆర్‌కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బహిరంగ లేఖ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఎస్.ఐ, కానిస్టేబుల్ పరీక్షలు, నోటిఫికేషన్లలో వెలువడిన తప్పుడు ప్రకటన, రిజర్వేషన్ల ఉల్లంఘన, పరీక్ష నిర్వహణలో తప్పుగా వచ్చిన ప్రశ్నలను సవరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సీఎం కేసీఆర్‌కు మంగళారం బహిరంగ లేఖ రాశారు. ఆ తర్వాత రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందశేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణ మాదిగ మాట్లాడారు. 2022 ఏప్రిల్ 25న విడుదల చేసిన ఎస్.ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కనీస అర్హత మార్కులు 30 శాతం అర్హతగా నిర్ణయించారని, అంతకు ముందు 2015, 2018 సంవత్సరాల్లో విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఓసీలకు కనీస అర్హత మార్కులు 40 శాతం ఉండగా, బీసీలకు 35 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 30 శాతం మార్కులను కనీస అర్హతంగా నిర్ణయించారని వివరించారు.

విద్యా విధానంలో వినూత్న యాప్ సీకోజి

- విద్యార్థులు, ఉపాధ్యాయులకు బోధనలో ఎంతో ఉపయోగం: ఎంపీ రంజిత్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సీకోజి ఎడ్యుకేషన్ అండ్ టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్. అనుభవజ్ఞులైన విద్యా, సాంకేతిక నిపుణుల ద్వారా విద్యా భ్యాసాన్ని సులభతరం చేసే వినూత్న యాప్ సీకోజీని ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్య క్రమంలో ఆయన పాల్గొని యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. చదవడంలో గల అంతరాలను గుర్తించేలా విద్యార్థులకు సీకోజి యాప్ సహాయపడ నుందన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్ట్‌లో ఎక్కడ బలహీనంగా ఉన్నారనేది పరిష్కరించడంలో ఈ ప్రత్యేక విద్యార్థి నిర్దిష్ట నివేదికలు మంచి శిక్షణా అనుభవం కలిగిన సీకోజి టీచర్లకు బాగా ఉపయోగపడతాయన్నారు. విద్యా ర్థులు మరియు ఉపాధ్యాయులు సీకోజి.కామ్ యాప్ ల ద్వారా ఈ లెర్నింగ్ ప్లాట్ ఫారమ్‌ను యాక్సెస్ చేయవచ్చన్నారు. ప్రస్తుతం సిబిఎస్ఇ, ఎపి, తెలం గాణ రాష్ట్రాలకు చెందిన స్టేట్ బోర్డ్ పాఠ్యాంశాలకు సీకోజి తన సేవలను అంది స్తోందన్నారు. త్వరలో ఐబి పాఠ్యాంశాలకు కూడా తన సేవలను విస్తరిం చాలని సీకోజి భావిస్తోందని చెప్పారు.

బకాయి స్టైఫండ్‌ను వెంటనే చెల్లించాలి

- ...లేదా 12వ తేదీ నుంచి సమ్మె
- ఉస్మానియా జూడాల సమ్మె సైరన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బకాయిపడిన స్టైఫండ్ సమస్యను అయిదు రోజుల్లోగా పరిష్కరించకపోతే అత్యవసర వైద్య సేవలతోసహా అన్ని సేవలను బహిష్కరిస్తామని ఉస్మానియా జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటిం చింది. పలువురు పీజీ మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు ఉస్మానియా ప్రిన్సిపాల్‌కు సమ్మె నోటీసు అందించారు. ఈ నెల 11వ తేదీలోగా ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న స్టైఫండ్‌ను చెల్లించాలని, లేనిపక్షంలో 12వ తేదీ నుంచి విధులు బహిష్కరిస్తామని నోటీసులో పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్టైఫండ్ బకాయి ఉన్నట్లు తెలిపారు. స్టైఫండ్ చెల్లింపు విషయంలో ఇప్పటికే పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని, ఇప్పటికైనా సమస్యను పరిష్కరించకపోతే అన్ని రకాల విధులను బహిష్కరిస్తామని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వము
సూపరింటెండెంట్ కార్యాలయం ప్రభుత్వ ఐఎన్‌టి అనుపత్రి, కోఠి, హైదరాబాద్
ఆర్‌సి.నెం:02/ఎ1/డైట్/ఐఎన్‌టి/2022/3311 **టెండరు ప్రకటన** తేది: 05-09-2022
(02) సంవత్సరాల కాలవ్యవధి కొరకు ప్రభుత్వ ఇఎన్‌టి అనుపత్రి, కోఠి, హైదరాబాద్ వద్ద ఇన్‌పేషెంట్ మరియు డ్యూటీ డాక్టర్లకు డైట్ సరఫరా చేయుటకు సీలు చేసిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండరు ఫారాలతో పాటు నియమనిబంధనలను అన్ని పని రోజులలో 07-09-2022 నుండి 15-09-2022 వరకు ఉ.9.00 గం.ల నుండి సా. 4.00గం.ల వరకు 15-09-2022న మ.1.00గం.ల వరకు ఈ హాస్పిటల్ యొక్క ఎ1 సెక్షన్ నుండి పొందవచ్చును. సీలు చేసిన టెండరు ఫారం సమర్పించుటకు చివరి తేది: **15-09-2022**, టెక్నికల్ బిడ్ తెరుచుట:**16-09-2022**, మరియు ఆర్థిక బిడ్:**17-09-2022**. తదుపరి వివరాలను దిగువ సంతకంచేసారు నుండి పొందగలరు. ఫోన్. నెం.040-24740245, ఇ-మెయిల్ ఐడి:supdtgenthyd@gmail.com
సం/- సూపరింటెండెంట్/ కన్సర్వేటర్ డిడిఎంసి, ప్రభుత్వ ఇఎన్‌టి అనుపత్రి, కోఠి, హైదరాబాద్
Ro.No.6482-PP/CL/Advt/1/2022-23, Dt: 06.09.2022

DECCAN CEMENTS LIMITED
CIN: L26942TG1979PLC002500
Regd. Office: "Deccan Chambers", 6-3-666/B, Somajiguda, Hyderabad – 500 082
Phone No.040-23310168; Fax No.040-23318366
E-mail: secretarial@deccancements.com; website: www.deccancements.com

కంపెనీ యొక్క వాటాదారులు మరియు ఇతర స్టేక్ హోల్డర్ల యొక్క సమాచారం కొరకు సవరించిన 42వ వార్షిక నివేదిక 2021-22

అందులో చేయబడిన నియమావళి మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్ 2015తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క నిబంధనలను అనుసరించి కంపెనీ యొక్క 42వ వార్షిక నివేదిక 2021-22 (42వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్కనోటీసు) 22 ఆగస్టు, 2022న కంపెనీ యొక్క వాటాదారులు మరియు ఇతర స్టేక్‌హోల్డర్లు అందరికీ పంపబడినది.
అయితే, పంపిన 42వ వార్షిక నివేదిక 2021-22లో పేజీ నెం.125 మరియు 145లో ఆర్థిక నివేదికలకు సూచనలలో కొన్ని తప్పులు మా దృష్టికి వచ్చినవి. తదుపరి పేజీ నెం.133 మరియు 146లో ఆర్థిక నివేదికలకు సూచనలలో కొన్ని భాగాలలో మేము తెలుసుకొనలేక పోయాము.
సదరు వార్షిక నివేదికలో అవసరమైన సవరణలు అదే విధముగా సవరించిన వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.deccancements.com లో "సవరించిన 42వ వార్షిక నివేదిక 2021-22" క్యాప్షన్‌తో "న్యూస్ మరియు ప్రకటనలు" క్రింద అందుబాటులో కలదు.
సవరించిన 42వ వార్షిక నివేదిక 2021-22 యొక్క వెబ్‌లింక్ https://deccancements.com/financial-results.php మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల యొక్క వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia. com), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com)లో అది అందుబాటులో కలదు.
సవరించిన 42వ వార్షిక నివేదిక 2021-22 ఇ-మెయిల్ ద్వారా 05 సెప్టెంబర్, 2022న వాటాదారులకు పంపబడినది.
for Deccan Cements Limited
Sd/-
Bikram Keshari Prusty
Company Secretary
Place : Hyderabad
Date : 6th September 2022

డిమాండ్ నోటీస్
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 (1)తో చదువుకొనే సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద. సదరు రూల్స్ యొక్క రూల్ 3 తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద ఐబిఎఫ్‌ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ (ఐబిఎఫ్‌ఎల్ హెచ్‌ఎఫ్‌ఎల్) (అంతకు ముందు ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ ల